ట్రెంచ్ కటింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని రూరల్ : పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

మంథని రూరల్, డిసెంబర్ 28: వరంగల్– మంచిర్యాల జాతీయ రహదారి ఎన్ హెచ్ 163జీ నిర్మాణానికి సేకరించిన భూముల్లో ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేసి, జాతీయ రహదారి ఆథారిటీ అప్పగించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. మండలంలోని కన్నాల, పందులపల్లి గ్రామాల్లో ట్రెంచ్ కటింగ్ పనులను క్షేత్రస్థాయిలో శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచిర్యాల–వరంగల్–ఖమ్మం జిల్లాలను కలిపే 4లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే సేకరించిన భూమిని జాతీయ రహదారుల అథారిటీ అప్పగించామన్నారు. మండలంలోని కన్నాల, పందులపెల్లి గ్రామాల్లో ట్రెంచ్ కటింగ్ పనులను ప్రారంభించిందని, భూముల్లో ట్రెంచ్ పనులను సకాలంలో పూర్తి చేసి, జాతీయ రహదారి నిర్మాణ పనులు సజావుగా జరిగేందుకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ రాజయ్య సంబంధిత అధికారులున్నారు.

తరలింపు పూర్తి చేయాలి

పెద్దపల్లి , డిసెంబర్ 28 : వచ్చే నెల 10లోపు పెద్దపల్లి ఎంపీడీవో ప్రాంగణంలోని కార్యాలయాల తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో పెద్దపల్లి బస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింతపై సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరైన నేపథ్యంలో స్థలం అప్పగించేందుకు వీలుగా పెద్దపల్లి ఎంపీడీవో ప్రాంగణంలో ఉన్న కార్యాలయాల తరలింపు వేగవంతం చేయాలన్నారు. ఎంపీడీవో, ఎంఈవో, పంచాయతీ రాజ్, ఆబ్కారీ శాఖ కార్యాలయాలు తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. పంచాయతీ రాజ్ ఈఈ గిరీశ్‌బాబు, డీఈవో డీ మాధవి సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి : అదనపు కలెక్టర్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వేణు

పెద్దపల్లి, డిసెంబర్ 28 : ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్, సోషల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్, మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దాసరి కల్పన ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలన్నారు. సమావేశానికి డీసీపీ రాజు, ఏసీపీ రమేశ్, డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All
PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614
CHANGE OF NAME
★Kasarapu Bhoom Reddy S/o. Kasarapu Deva Reddy (Old Name) H.No. 1-15/1, Konaipally, Vemulawada mandal, Rajanna Sircilla Dist. my Father name was changed to KASARAPU BHOOM REDDY, S/o. KASARAPU DEVAIAH (New Name)
NTK-00000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

స్థల పరిశీలన

జూలపల్లి, డిసెంబర్ 28 : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ పథకం కింద మోడల్ ఇళ్లు నిర్మించడానికి గృహ నిర్మాణ శాఖ అధికారులు శనివారం స్థలం పరిశీలించారు. లబ్ధిదారుల అవగాహన కోసం రూ. 5 లక్షలతో ఇళ్లు నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నారు. అలాగే పెద్దాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును అధికారులు తనిఖీ చేశారు. పలువురితో మాట్లాడి ఇంటి నిర్మాణ ఖర్చులపై చర్చించారు. ఇక్కడ ఈఈ రాజేశ్వర్, డీఈ పరమాచారి, ఏఈ అంకూస్‌వలీ, ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గోదావరిఖని, డిసెంబర్ 28 : సింగరేణి ఏరియా దవాఖానలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎంఏ గౌస్ పేర్కొన్నారు. శనివారం ఏరియా దవాఖానలో నిర్వహించిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నెల 7వ తేదీలోపు వేతనాల చెల్లింపు, యూనిఫాం, మెడికల్ బుక్స్, పే స్లిప్‌లు ఇవ్వాలన్నారు. పెండింగ్ వేతనాల చెల్లింపు, సీ ఎంపీఎఫ్ స్లిప్‌ల జారీతో పీఎఫ్ నిల్వను తెలుపాలని సింగరేణి యాజమాన్యంను ఆయన డిమాండ్ చేశారు. ఇక్కడ యూనియన్ నాయకులు అనిల్, సంతోశ్, రమేశ్‌కుమార్, కాంట్రాక్ట్, ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు.

భర్త వేధింపులతో భార్య బలవన్మరణం

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 28: ప్రేమించి అనుమానించడం, ఆదనంగా రూ. 5 లక్షలు కావాలని భర్త వేధింపులు తాళలేక శుక్రవారం అర్ధరాత్రి భార్య బలవన్మరణంకు పాల్పడిన సంఘటన గోదావరిఖని బాపూజినగర్‌లో జరిగింది. గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ ఎల్ భూమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. బాపూజీనగర్‌కు చెందిన కాకనాడ కుమారస్వామికి అదే కాలనీకి చెందిన మాడుగుల లలితకు గత సెప్టెంబర్ 10న ప్రేమ వివాహం జరిగింది. అప్పటి నుంచి నిత్యం మద్యం తాగి జూలాయిగా తిరుగుతున్న కుమారస్వామి పలు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడు. నిత్యం భార్య లలితను పుస్తెలతాడు, మట్టెలు, ఆదనంగా రూ. 5లక్షల కట్నం కావాలని వేధించేవాడు. దీంతో లలిత గురువారం శ్రీరాంపూర్‌లోని తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లి మరుసటి రోజు తిరిగి వచ్చింది. అదేరోజు శుక్రవారం రాత్రి భార్యభర్తలు కలిసి అదే కాలనీలో జరిగిన ఓ రిసెప్షన్‌కు వెళ్లి రాత్రి ఒంటిగంట సమయంలో ఇంటికి వచ్చి ఇంటిముందు ఇద్దరు గొడవపడ్డారు. ఈ క్రమంలో తీవ్ర మనస్థపం చెందిన ఆమె ఇంట్లోకి వెళ్లి ఊరేసుకోని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కుమారస్వామిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇండ్ల రిజిస్ట్రేషన్లకు తిప్పలు

- ఇబ్బందుల్లో యజమానులు
- గృహ రుణాలకు అవాంతరం
- నిలిచిపోయిన మ్యుటేషన్లు

పెద్దపల్లి జిల్లాలో ఇండ్ల రిజిస్ట్రేషన్లకు తిప్పలు తప్పడం లేదు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇండ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేయడంతో యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో అంతటా ప్రక్రియ సజావుగా సాగుతున్నా.. జిల్లాలో మాత్రం ఇంటి యజమాని ధ్రువీకరణ పత్రాలను జారీ చేయవద్దని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయవద్దంటూ కలెక్టర్ నుంచి నెల రోజుల కిందట ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో ఆనాటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మందగించింది.

కమాన్‌పూర్, డిసెంబర్ 28 : జిల్లాలోని పెద్దపల్లి, మంథని, రామగుండం, సుల్తానాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గ్రామకంఠం భూములకు పంచాయతీ కార్యదర్శులు జారీ చేసే యాజమాన్య ధ్రువీకరం పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయవద్దంటూ కలెక్టర్ గత నెల 25న ఉత్తర్వులు జారీ చేశారు. నల్గొండ జిల్లాలోని సమృద్ధి జీవ ప్రార్థన మందిరం దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు దేశాల మేరకు ఇక్కడ కూడా ఆ ఆదేశాలను అనుసరించాలని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో జిల్లాలోని నాలుగు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. అయితే, మిగతా జిల్లాల్లో ఎక్కడా లేని ఈ విధానాన్ని ఇక్కడ అవలంభించడం ఎందుకు అని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గృహ రుణాలు తీసుకుందామనుకుంటే రిజిస్ట్రేషన్ కాకపోవడంతో ఇంటి యజమానులు అవస్థలు పడుతున్నారు. రాష్ట్రంలో 2020లో కొత్త మున్సిపల్ చట్టం అమలులోకి వచ్చింది. ఇదే సమయంలో జీపీ విధానంలో విధానపరమైన మార్పులు చేశారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ బాధ్యతలను తహసీల్దార్ శాఖకు ఇండ్లు, ఇంటి జాగల రిజిస్ట్రేషన్ల బాధ్యతలను సబ్ రిజిస్ట్రార్లకు అప్పగించారు. వీటి రిజిస్ట్రేషన్లను చేసేటప్పుడు ఆన్‌లైన్‌లో మ్యుటేషన్లు కూడా చేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ఆఫీసు నుంచి ఆన్‌లైన్ వెళ్లే సమాచారం ఆధారంగా ఈ పంచాయతీలో మ్యుటేషన్లు జరుగుతాయి. ఆన్‌లైన్ ప్రాబ్లం అంటూ మ్యుటేషన్ ప్రక్రియను పంచాయతీ అధికారులు అటకెక్కించారు. ఇంటి కొనుగోలు చేసిన కొత్త యజమాని పేరును పంచాయతీ, మున్సిపాలిటీ రికార్డుల్లో నమోదు చేసిన తర్వాత ఇంటి పన్ను, నీటి పన్ను, తదితర వాటికి ఆయనే బాధ్యత వహిస్తాడు. ఆ విధంగా రికార్డుల్లో పాత యజమాని వివరాల స్థానంలో కొత్త యజమాని వివరాలు నమోదు చేస్తారు. కరెంటు మీటరు పేరు మారాలన్నా, గృహ రుణాలు పొందాలనుకునే వారికి మ్యుటేషన్ తప్పనిసరి. ఆన్‌లైన్‌లో పాత యజమాని పేరుండడం వల్ల రుణాలు ఇవ్వడం లేదు. గ్రామ కంఠమైతే ఇక ఇంటి రిజిస్ట్రేషన్‌కాదా? అన్న ఆందోళన వ్యక్తమవుతున్నది.

ఆన్‌లైన్ చూసుకొని రిజిస్ట్రేషన్లు చేసుకోవాలి

ఇక నుంచి ఇంటి రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్‌లో చూసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి. ప్రతి ఇంటికీ నెంబర్లు కేటాయించాం. ఆన్‌లైన్‌లో ఈ ఇంటి నంబర్లు ఉన్నాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇక నుంచి యజమాన్య పత్రం ఇవ్వవద్దు. సబ్ రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్‌లో వివరాలు చూసుకొని రిజిస్ట్రేషన్ చేయాలి.

- వీర బుచ్చయ్య, డీపీవో, పెద్దపల్లి

నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు

కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్28: పంచాయితీ సిబ్బందిని, కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 27,28, తేదిల్లో టోకెన్ సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఎదుట సిబ్బంది, కార్మికులతో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పతరం అందజేశారు. ఇక్కడ నాయకులు ఎండీ ఖాజా, కల్లేపల్లి అశోక్, ఆర్ల సందీప్, జిల్లేల ప్రశాంత్, కార్మికులు అధిక సంఖ్యలో పాల్లొన్నారు.

చివరి దశకు సర్వే : జడ్పి సీఈవో నరేందర్

సుల్తానాబాద్‌రూరల్, డిసెంబర్ 28 : సుల్తానాబాద్ గ్రామీణ మండల పరిధిలో మొత్తం 11268 ఇండ్లకు గాను 5400 ఇండ్ల సర్వే పూర్తయిందని జిల్లా పరిషత్ సీఈవో నరేందర్ అన్నారు. మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శనివారం నరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న వారు అందుబాటులో లేకపోవడంతో సర్వే పూర్తి కావడం లేదన్నారు. అందుబాటులో లేని దరఖాస్తు దారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి ఈ నెల 31లోగా సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సుల్తానాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ నిధులు రూ. 17 లక్షలతో చేపడుతున్న పాఠశాల మరమ్మతులను సీఈవో పరిశీలించారు. ఎంపీడీవో దివ్యదర్శన్ రావుతో పాటు ఉన్నారు.

ఉద్యోగులకు రాజ్యాంగం పుస్తకాన్ని బహూకరించాలి

గోదావరిఖని, డిసెంబర్ 28 : సింగరేణి ఉద్యోగులకు బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పుస్తకాన్ని అందజేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజశ్, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి సీఎండీ బలరాంను కలిసిన వారు రాజ్యాంగ పుస్తకంను అందజేసి, మాట్లాడారు. భారత రాజ్యాంగం ఆమోదం లభించి 75 సంవత్సరాలు పూర్తితో దేశ వ్యాప్తంగా వజ్రోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో సింగరేణి సంస్థ కార్మికులు, ఉద్యోగులకు సింగరేణి వ్యాప్తంగా భారత రాజ్యాంగం తెలుగు పుస్తకాలను అందజేయాలని కోరారు. అందుకు సీఎండీ స్పందనపై ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ వాటర్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకంటి లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు.

నేడు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమ్మేళనం

రామగిరి, డిసెంబర్ 28 : సింగరేణిలో సుధీర్ఘకాలం పని చేసి, ఏద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఒకతాటిపైకి రావాలనే ఉద్దేశంతో కొందరు రిటైర్డ్ ఉద్యోగులు కలిసి ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగి ప్రతినిధి గౌతం శంకరయ్య తెలిపారు. ఆర్జీ–3, ఏపీఏ డివిజన్లకు చెందిన కొందరు రిటైర్డ్ ఉద్యోగులు వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. దీనికి భారీ స్పందన లభించింది. ఆదివారం జరిగే ఆత్మీయ సమ్మేలనానికి సుమారు 250 మంది రిటైర్డ్ ఉద్యోగులు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్నట్లు తెలిపారు. సెంటినరీకాలనీలోని సాయిరాం గార్డెన్‌లో ఈ ఆత్మీయ సమ్మేళనం జరగనుందని తెలిపారు. ముఖ్య అతిథులగా ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు సుధాకర్‌రావు, కే వెంకటేశ్వర్లు హాజరు అవుతున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన రిటైర్డు కార్మికులు ఆత్మీయ సమ్మేళనం ద్వారా అంతా ఒకే వేదికపై కలుసుకొని గత జ్ఞాపకాలతో ఆనందంగా గడపనున్నారు.

ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం : డీఈవో మాధవి

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 28 : డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్– ఎక్స్ అఫిషియో ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ఆదర్శ పాఠశాలల్లో 2025–26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో డీ మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 7వ నుంచి 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు 2025 ఫిబ్రవరి 28వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో సూచించారు. ప్రవేశ పరీక్ష ఫీజు ఓసీ విద్యార్థులు రూ. 200, ఎస్సీ,ఎస్టీ,బీసీ, పీహెచ్‌సీ, ఈడబ్ల్యూస్ విద్యార్థులు రూ. 125 చెల్లించాలన్నారు. విద్యార్థులకు ఏప్రిల్ 13వ తేదీన పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ నుంచి 10వ తరగతులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు ఉంటుందని తెలిపారు. వివరాలకు ఆదర్శ పాఠశాలల అఫిషియల్ వెబ్‌సైట్ http://telanganams.cgg.gov.in ను సంప్రదించాలని డీఈవో సూచించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 28 : రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన ఈ నెల 30 నుంచి 2025 జనవరి 2 వరకు వరంగల్‌లో నిర్వహించే ఖోఖో పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు (బాలురు, బాలికలు) హైదరాబాద్‌లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగే ఫుట్‌బాల్ పోటీలకు బాలుర విభాగం క్రీడాకారులు అందరూ కూడా ఆదివారం రిపోర్ట్ చేయాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సురేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు టీషర్ట్స్, బస్‌పాస్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయి పోటీల్లోని విజయం సాధించి పెద్దపల్లి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకునావాలని ఆయన కోరారు.

అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం

అవార్డు గ్రహీత స్రవంతిని సన్మానిస్తున్న మాల మహానాడు నాయకులు

కోల్‌సిటీ, డిసెంబర్ 28 : ఇటీవల న్యూఢిల్లీలో దళిత సాహిత్య అకాడమి నుంచి జాతీయ అవార్డు అందుకున్న కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి లక్ష్మీ నర్సయ్యను మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శనివారం గోదావరిఖనిలో ఆమెను శాలువాతో సన్మానించి, అభినందించారు. సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా జాతీయ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దేవి లక్ష్మీనర్సయ్య, మహిళా అధ్యక్షురాలు భారతి, మాజీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఆరె దేవకర్ణ, గంట బబిత, కోటేశ్వరరావు, లచ్చన్న, శ్రీశైలం, శ్రీను పాల్గొన్నారు.

అంబేద్కర్ భారత్ భూషణ్ అవార్డుకు ఈదునూరి

కోల్‌సిటీ, డిసెంబర్ 28: బీఆర్ అంబేద్కర్ భారత్ భూషణ్ అవార్డుకు గోదావరిఖనికి చెందిన సామాజిక వేత్త ఈదునూరి శంకర్ ఎంపికయ్యారని అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్ (న్యూఢిల్లీ) నిర్వాహకుడు మనీశ్ గవాయి, ఇండియన్ గెలాక్సీ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రియాంక సాతే తెలిపారు. జనవరి 3న జ్యోతి సావిత్రీబాయి పూలే జన్మదినం సందర్భంగా న్యూఢిల్లీలోని మహారాష్ట్ర సదన్‌లో నిర్వహించే కార్యక్రమంలో మంత్రి రాందాస్ హత్వాలే, జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిశోర్ మక్వానా, మహిళా కమిషన్ చైర్మన్ విజయ రహత్కర్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

ప్రజంటేషన్‌పై హర్షం..

గోదావరిఖని, డిసెంబర్ 28 : దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన మినిస్ట్రీస్ ఆఫ్ కోల్, గుడ్ గవర్నెన్స్ వర్క్‌షాప్‌లో సింగరేణి ఆర్జీ–1 ఎన్విరాల్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్ ప్రజంటేషన్‌పై ఫైట్‌ఫర్ బెటర్ సోసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి ఎన్విరాల్‌మెంట్ ఆధ్వర్యంలో క్లినింగ్ రివర్ పేరుతో మూడు నెలలుగా గోదావరి తీరాన చెత్తా,చెదారం, మురుగును శుభ్రపరుచడంతో మొదటిసారిగా సింగరేణికి జాతీయస్థాయి వర్క్‌షాప్‌కు ఆహ్వానంతో వర్క్‌షాప్‌లో ఎన్విరాల్‌మెంట్ అధికారి అంజనేయప్రసాద్ చేసిన ప్రజంటేషన్‌కు ప్రశంసాపత్రం రావడం అభినందనీయమన్నారు.

బేగంపేట సబ్‌పోస్ట్ మాస్టర్ అరెస్ట్

రామగిరి, డిసెంబర్ 28 : బేగంపేట సబ్ పోస్టాఫీస్ డిపాజిట్లను గల్లంతుపై బాధితులు ఇచ్చిన ఫిర్యాద్ మేరకు.. అక్కడి సబ్ పోస్ట్ మాస్టర్ మండే హేమను శనివారం రాత్రి రత్నాపూర్‌లోని ఆమె ఇంటివద్ద అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరి లించినట్లు మంథని సీఐ రాజు, రామగిరి పీఎస్ ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. బేగంపేట పోస్టాఫీస్‌లో 46 మందికి సంబంధించిన డిపాజిట్లకు సంబంధించి నకిలీపాస్ పుస్తకాలు అందించి దాదాపు రూ.35 లక్షలు కాజేసిందని అక్టోబర్ 27న పోస్టల్ అధికారులు విచారణ చేపట్టి పోలీస్‌లకు ఫిర్యాద్ చేశారు. ఈ డిపాజిట్లు గల్లంతుపై బాధితుల ఫిర్యాద్ మేరకు ఆమెపై కేసు నమోద్ చేసి, అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చాలి

యైటింక్లయిన్‌కాలనీ డిసెంబర్ 28 : సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలనుకోరారు. శనివారం ఆర్జీ–2 ఏరియా వీకేపీ గని ఆవరణలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగులో ఆయన పాల్గొని మాట్లాడారు. గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చారని వాటిని ఇప్పటి వరకు నేరవేర్చలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కార్మికులందరూ ఏకతాటిపైకి వచ్చి అధికారం ఇచ్చారని, ఇప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ విషయాన్ని మరిచారన్నారు. సంవత్సర కాలంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఇటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు సమయం ఇచ్చామని భవిష్యత్తు కార్యచరణలో హామీల పట్ల తమ వైఖరిని తెలపాలన్నారు. లేకుటే భవిష్యత్‌లో కార్మికులు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ వెంకన్న, బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్, నరహరిరావు, నర్సింహ, శ్రావణ్, జగదీశ్, వినయ్‌రాజ్, వినేశ్, శివ, కిశోర్, సంతోష్ పాల్గొన్నారు.

హామీలను విస్మరిస్తే ఊరుకునేది లేదు

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 28: సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను గుర్తింపు సంఘం విస్మరిస్తే ఊరుకునేది లేదని సీఐటీయూ అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. ఈ మేరకు వకీల్‌పల్లి గనిపై ఉపాధ్యక్షుడు వెంకన్న ఆధ్వర్యంలో శనివారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులు సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు పెర్క్స్ మీద ఇన్ కంటాక్ట్ రీయింబర్స్‌మెంట్ 2011 లో గెలిచిన సంఘం ఏఐటీయూసీ ఉన్నప్పుడు కోలిండియాలో ఒప్పందం జరిగిందనీ, ఇప్పటికి 13 ఏండ్లు గడిచిన తర్వాత మళ్లీ ఏఐటీయూసీ అధికారంలోకి వచ్చి మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆ ఒప్పందను అమలు జరిగేలా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సింగరేణి కార్మికులకు ఇచ్చిన వాగ్ధానాలను వెంటనే నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు నరహరి రావు, ఉపాధ్యక్షులు నరసింహ, ఫిట్ సెక్రెటరీ శ్రావణ్, జగదీశ్, వినయ్ రాజ్, వినేశ్, శివ,కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవోల సభ్యత్వ నమోదు

జ్యోతినగర్, డిసెంబర్ 28 : తెలంగాణ ఎన్జీవోల సంఘం సభ్యత్వ నమోదు శనివారం ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లోని ఓ ప్రవేట్ భవన్‌లో రామగుండం యూని